నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
10 జనవరి 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# సెంట్రల్ యూనివర్సిటీల్లో పీజీ కోర్సులు



కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ప్రామాణిక విద్యకు పేరుగాంచిన విద్యాసంస్థలు. ఇక్కడ చదువుకొనే విద్యార్థులకు మంచి ఫ్యాకల్టీ, పరిశోధనావకాశాలు, చక్కటి వసతితోపాటు మంచి ప్లేస్‌మెంట్ అసిస్టెన్స్ లభిస్తాయి. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించే కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీపీజీ) ప్రకటనను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. ఆ వివరాలు సంక్షిప్తంగా...

## సీయూఈటీ పీజీ-2024

- **పరీక్ష పేరు:** కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ)-2024
- **కోర్సులు:** ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంపీఏ, ఎంబీఏ, ఎంఈడీ, ఎంఎల్ఐఎస్సీ, ఎంపీఈడీ, ఎంసీఏ,, ఎల్ఎల్ఎం, బీఈడీ, డిజాస్టర్ స్టడీస్, ఎంటెక్ తదితరాలు
- **అర్హతలు:** డిగ్రీ ఉత్తీర్ణత సాధించినవారు. ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు రాయనున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**నోట్:** చాలా కోర్సులకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. కొన్ని కోర్సులకు మాత్రమే సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

- **వయస్సు:** ఎటువంటి వయోపరిమితి లేదు

### ఎంపిక విధానం

- కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా
- పరీక్షలో 75 ప్రశ్నలు ఇస్తారు
- పరీక్ష కాలవ్యవధి 45 నిమిషాలు
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఉంటాయి
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పునకు 1 మార్కు తగ్గిస్తారు.
- పరీక్ష మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు

### యూనివర్సిటీలు:

- అసోం యూనివర్సిటీ, బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ యూనివర్సిటీ, బెనారస్ హిందూ యూనివర్సిటీ, సెంట్రల్ సంస్కృత యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఏపీ, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హార్యానా, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ గుజరాత్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హిమాచల్ ప్రదేశ్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ పంజాబ్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ రాజస్థాన్, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు, గతిశక్తి విశ్వవిద్యాలయ, ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్, ఐఐఐటీ లక్నో, మణిపూర్ యూనివర్సిటీ, మహాత్మాగాంధీ సెంట్రల్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్, తేజ్‌పూర్ యూనివర్సిటీ, ఇఫ్లూ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ , యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ తదితరాలు

**నోట్:** వీటితోపాటు కొన్ని రాష్ట్రస్థాయి యూనివర్సిటీలు, డీమ్డ్ యూనివర్సిటీలు, ప్రైవేట్ యూనివర్సిటీలు కూడా ఈ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటాయి.

### పరీక్ష కేంద్రాలు

- హైదరాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్

### ముఖ్యతేదీలు

**దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
**చివరితేదీ:** జనవరి 24
**ఫీజు చెల్లించడానికి చివరితేదీ:** జనవరి 25
**పరీక్షతేదీలు:** మార్చి 11 నుంచి 28 మధ్య నిర్వహిస్తారు
**పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్:** https://pgcuet.samarth.ac.in

సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ కర్ణాటక వీసీ ప్రొ.సత్యనారాయణ ఇంటర్వ్యూ విశేషాలు...పేజీ 7లో